# వస్తు విశేషములు

సుగుణ

## ఇంగువ

ఇంగువవాసన చాలా మందికి గిట్టదు. ఒకవిధమైన వెగటువాసనగ నుండును. కాని కొంతమందికి ఆ వాసన చాలా ఇష్టము చాలా వంటల్లో ఉపయోగిస్తారు. ముఖ్యముగా సాంబారు, రసము, ఇంగువ లేనిదే సరైన వాసన, రుచీ రాదంటారు.

ఇంగువ మలమూత్ర ద్వారాములందు కలిగెడు శూలను తగ్గించును. పడిశెము, వాతము, క్రిమిరోగములను, విషవాయువు వీనిని హరించును. కడుపులోని ఏలిక పాములను చంపును, జీర్ణమును కలుగ జేయును. ఆగిఆగి వచ్చు కడుపునొప్పిని, అజీర్ణపు కడుపునొప్పిని తగ్గించును. పప్పు జాతులవల్ల కలిగే అజీర్ణమును పోగొట్టును. దీనికి ఉబ్బసమును కూడ తగ్గించు గుణ మున్నది. నరములు అదురుటను పోగొట్టును. ఇంగువ ప్రసవ స్త్రీల రక్తమును వెడలించును. ప్రసవానంతరము స్త్రీలకు పిండోత్పత్తి స్థానమునకు మేలుచేయును. ఇంగువ అరఖునే (టించర్) అందురు. అప్పుడు తగిలిన గాయములపై ఈ అరఖువేసిన రక్తప్రవాహము కట్టును. గర్భిణీ స్త్రీలకు అంత మంచిది కాదు.

## చందా దారులకు మనవి

"జ్యోతి" సంవత్సర చందా పన్నెండు రూపాయలు. దీపావళి ప్రత్యేక సంచికతోసహా పదిహేను రూపాయలు. దీపావళి సంచిక రిజిష్టర్ పోస్టులో పంపగోరువారు పదిహేడు రూపాయలు పంపవలసి వుంటుంది

సంచికలు సక్రమంగా మీకు చేరాలంటేమీ అడ్రసు వివరంగా వ్రాయవలయును.

మీ చందా మనియార్డరు ద్వారా గానీ, డ్రాప్ట్ ద్వారాగానీ పంపండి. వివరాలకు : మేనేజర్, జ్యోతి, 7 ఎ, శివాజి స్ట్రీట్, టి. నగర్, మద్రాసు-600017

—మేనేజర్.



April 1, 1973